కర్నూలు | నంద్యాల
వార్త
27 నవంబర్ 2025 గురువారం పేజీలు 4


## విద్యార్థులతో..
# కలెక్టర్ మాటమంతి



**కర్నూలు విద్య, నవంబరు 26, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తన చాంబర్‌లో మాటమంతి నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లికి ఎంపికైన విద్యార్థులతో సంభాషించారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులకు ఉన్న అవగాహన ప్రజాస్వామ్యాన్ని ఎలా రక్షించుకోవాలన్న అంశాలపై పలు ప్రశ్నలు అందించారు. కలెక్టర్ ముఖా ముఖీలో పాల్గొన్నవిద్యార్థులు ధైర్యంగా సమాధానాలు చెప్పారు. చదువుతున్న పాఠశాల సమస్యలు అడిగితెలుసుకున్నారు. పాఠ్యాంశాల బోధన తీరు, పదవతరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు అవలంబించాల్సిన పద్ధతులు వివరించారు. అనంతరం విద్యార్థులకు మెమోంటో సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులతో పాటు జిల్లా విద్యాశాఖాధికారి పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో..
# అధిక లాభాలు

- పంచసూత్రాలపై రైతులకు అవగాహన
- రైతన్నా మీకోసం కార్యక్రమంలో జిల్లాకలెక్టర్

2లో



**కర్నూలు, నవంబర్ 25, ప్రభాతవార్త :**
ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. బుధవారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు అందించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారికి ప్రభుత్వం తరఫున సరైన సహకారం అందించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి అంశాలపై రైతులకు వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని, దీనికి ఎస్సీ-ఎస్టీ రైతులకు 100 శాతం, ఇతరులకు..






## పత్తికి మద్దతుధర..
# రైతులకా.. వ్యాపారులకా..!?

రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర ప్రకటించారు అయితే.. అది రైతులకా, లేక వ్యాపారులకా.. అంటూ జిల్లాలోని రైతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో పత్తి రైతుల కష్టాలు వర్ణనాతీతం ఒక వైపు అతివృష్టి మరోవైపు అనావృష్టి సమస్యలతో అల్లాడుతున్నారు.. పంట చేతికి అందే సమయంలో మొంథాతుఫాన్ రావడంతో తీవ్రంగా నష్టపోయారు. రేండేండ్ల క్రితము తీవ్ర కరువుతో అల్లాడిన రైతులు ఈ ఏడాది అతివృష్టి కారణంగా కుదేలయ్యారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట ఎర్రగా మారింది, గులాబి రంగు పురుగు సోకి పత్తి మొగ్గ,పూత పింద కాయ రాలిపోయి తీవ్రనష్టం వాటిల్లింది.ఎన్ని మందులు వాడినా అదుపు గాని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో పత్తి రైతాంగానికి అండగాఉండాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోగా.. వారికి ప్రతిబంధకాలు సృష్టిస్తున్నాయి.

*నంద్యాల, ప్రభాతవార్త ప్రతినిధి :*

## పత్తి రైతులకు..
# అనుకూలంగా వ్యవహరించండి

**: జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**

**ఆదోని నవంబర్ 26 ప్రభాతవార్త:**
పత్తి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కోరారు. బుధవారం ఉదయం ఆదోని పత్తి మిల్లులో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పత్తి రైతుల పంటలను సిసిఐ వారు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్థం చేసుకొని కొనుగోలు చేయాలని వారిని కోరారు. ఈ సంవత్సరం రైతులు అకాల వర్షాలు వల్ల దాదాపు అన్ని పంటలు తీవ్రంగా నష్టపోయారని అందులో పత్తి కూడా ఉన్నదని కావున జిన్నింగ్ మిల్లుల వారు ఈ విషయాన్ని గ్రహించి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి కొనుగోలు చేయాలని తెలిపారు .ఈ సందర్భంగా సీసీఐ వారు నిరాకరించిన రంగు మారిన పత్తిని మరియు చెమ్మ చేరిన పత్తిని జాయింట్ కలెక్టర్ కు చూపించారు. సీసీఐ వారు నిరాకరించిన పత్తిని మిల్లు యజమానులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తప్పక మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పర్యటనలో సబ్ కలెక్టర్ (ఇన్చార్జి) కొండయ్య , ఇన్చార్జ్ ఆదోని తాహసిల్దార్ బాబు మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందప్ప పాల్గొన్నారు.



## రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా



**మహానంది, నవంబరు 26, ప్రభాతవార్త:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం గాజులపల్లె గ్రామంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమానికి వచ్చిన ఆయన ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం కర్షకుల కోసం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తహాశీల్దార్ రమాదేవి, టీడీపీ మండల పార్టీ కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రమౌలీశ్వర్‌రెడ్డి, గోపవరం సొసైటి చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, స్థానిక మహిళా నాయకురాలు గంగవరం శశికళా కొండారెడ్డి, గంగిశెట్టి మల్లిఖార్జునరావు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో సుబ్రహ్మణ్య.. షష్టి పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు26,ప్రభాతవార్త :**



సుబ్రహ్మణ్యషష్టిని పురస్కరించుకోని శ్రీశైలం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామివారికి (కుమారస్వామి వారికి) విశేష అభిషేకం,విశేష అర్చనలు తదితర కార్యక్రమాలు చేసారు. అదే విదంగా శ్రీ సుబ్రహ్మణ్యహోమం కూడా జరిపించారు. ఈ పూజాది కాలలో ఈఓ ఎం,శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండింతులు పాల్గొన్నారు. ఈ పూజాదికాలకు ముందు లోక క్షేమాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సంకల్పంలో పేర్కొనబడింది. పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. తరువాత సుబ్రహ్మణ్యస్వామి వారికి శాస్త్రోక్తంగా అభిషేకం జరిపించబడింది.



# శ్రీశైల మల్లన్న హుండి ఆదాయం రికార్డు బ్రెక్ : ఈఓ

**: హుండి ఆదాయం రూ.7.27కోట్లు**





**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు26,ప్రభాతవార్త**
శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం గత ఏడాది కార్తికమాసం కంటే ఈ ఏడాది కార్తికమాసం హుండి ఆదాయం రికార్డు బ్రెక్ చేసిందని శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఏడాది కార్తికమాసం హుండి ఆదాయం రాబడి పెరిగిందన్నారు. శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శన బాగ్యం కోరకు రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశ విదేశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగు తుందన్నారు. భక్తుల సంఖ్య రెట్టింపు ఉండడంతో క్షేత్ర ప్రాశ్యస్తం నలుదిశలు వ్యాపిస్తుందన్నారు. ఈ క్రమంలోనే మంగళ వారం నాడు జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.7,27,26,400/-ల నగదు రాబడిగా లబించిందన్నారు. కాగా ఈ హుండిల రాబాడిని భక్తులు గత 33 రోజుల్లో సమర్పించడం జరిగింది. గతఏడాది కార్తిక మాసంలో రూ.5,96,92,376/-లు రాబడిగా లబించ డం జరిగిందన్నారు. గత ఏడాది కంటే ఈఏడాది రూ.1,30,34,024/-ల అధిక రాబడిగా లబించడం విశేషం అన్నారు. ఈ నగదుతో పాటు 117గ్రాముల 800 మిల్లిగ్రాముల బంగారం,7కేజిల 230 గ్రాముల వెండి లబించాయన్నారు. అదేవిధంగా 646- యుఎస్ఏ డాలర్లు, 120-యుఏఈ దిర్హామ్, 85-సౌదిరియాల్స్,136-కత్తార్ రియాల్స్, 30-సింగపూర్ డాలర్లు,25-ఆస్ట్రేలియా డాలర్లు,85-ఇంగ్లాడు పౌండ్స్, 200-ఓమన్ బైసా,మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈహుండిల లెక్కింపులో లబించాయన్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈవో ఎం.శ్రీనివాస రావు,డిఈఓ ఆర్.రమణమ్మ, పలువురు శాఖాధిపతులు,ఆయా విభాగాల పర్యవేక్షకులు,సిబ్బంది,శివసేవకులు మరియు దేవదాయశాఖ ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సహకరించండి
## మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్ నవంబర్ 26 ప్రభాతవార్త**
కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి కేంద్రం సహకారం అందించాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలసిన ఆయన, ఖేలో ఇండియా కింద జిల్లాకు రూ.45.16 కోట్ల విలువైన స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు అనుమతి అవసరమని వివరించారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ నిర్మాణం ద్వారా యువతకు మెరుగైన అవకాశాలు, స్థానిక ఉపాధి, బలమైన క్రీడా వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తానని ఆయన అన్నారు.



## కొనుగోలు కేంద్రాలలో..
# ఆకస్మిక తనిఖీలు..!





**కర్నూలు నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :**
కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రోజు వారి తనిఖీల నిమిత్తము యం. శ్రీరాముడు, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, కర్నులు జిల్లా, ఎస్. ఎం డి. గౌస్ ఇన్స్పెక్టర్ లీగల్ మెట్రోలజీ కర్నూల్ వారు కర్నూలు, గోనెగండ్ల మరియు ఎమ్మిగనూరు మండలాల నందు ధాన్యము, మొక్కజొన్న మరియు పత్తి వ్యాపారస్తుల కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడమైనది. గోనెగండ్ల మండలము నందు ధాన్యము కొనుగోలు చేయు కమిషన్ ఏజెంట్ ఉపయోగిస్తున్న తూకపు యంత్రము యొక్క రిఫికేషన్/స్టాంపింగ్ గడువు దాటినవి అని గుర్తించడంతో, లీగల్ మెట్రాలజీ చట్టం, 2009లోని సెక్షన్ 8/25 ప్రకారం, 1 కేసు నమోదు చేసయాడమై నది. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ఖచ్చితముగా వారు వాడే తూకపు యంత్రాలను లీగల్ మెట్రలజీ శాఖ వారిచే సరిచూచి ముద్ర వేయించుకొనవలెను తదుపరి లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే జారీ చేయబడ్డ వెరిఫికేషన్ సర్టిఫి కేట్‌ను తమవ్యాపార సముదాయములో ప్రదర్శించవలెను, అలా చేయని వ్యాపారస్తుల పై చట్ట పరమైన కఠినమైన చర్యలు తీసుకొనబడును. అలాగే వినియోగదారులు గాని పత్తి రైతులు తాము తూకము వెఇయించుకొనే తప్పుడు దళారులు వాడు తూనీకపు యంత్రములు లీగల్ మెతరాలజీ శాఖ వారిచే ముద్ర వేఇంపబడినవ లేదా అని గమనించాలి. వ్యవసాయదారులు మరియు వ్యాపారులు ఎటువంటి అనుమానాలు లేకుండా నిష్పక్షపాతంగా వాణిజ్యం జరిగేలా భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగించబడతాయి.

## కార్పొరేట్లకు సంపద పంచుతూ కార్మికులను..
# రైతులను నడ్డి వీరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



2లో

**: రైతు కార్మిక సంఘాల విమర్శ**

**కర్నూలు నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :**
కేంద్రంలో ఉన్నబిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడులను అమలు చేయడాన్ని నిరసిస్తూ, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని,మరియురైతాంగ ఉద్యమ సందర్భంగా రైతులు పండించిన పంట కు మద్దతు ధర చట్టం చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు కిసాన్ సంయుక్త మార్చ ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా నేడు కర్నూల్ లోని ఆర్ఎస్ రోడ్డు నుండి వందల వందలాది మంది కార్మికులు రైతులు తో ప్రదర్శన నిర్వహించి రైల్వే స్టేషన్ ముందు ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ సిఐటియు నగర కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు ఐ ఎన్ పి సి జిల్లా అధ్యక్షులు భక్తకన్న ఏఐయుటియుసి..


**వైకుంఠ సమారాధన**

మంచి తనానికి మారు పేరుగా నిలిచి సామాన్య, మధ్యతరగతి కుటుంబంలో జన్మించి రైతుల సమస్యలపై అవగాణ కలిగిన వ్యక్తి కావడముతో రెండు పర్యాయాలు మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికై రైతులందరికి ఎన్నో ప్రయాజనాలు చేకూర్చడముతో పాటు తన కుటుంబ అభ్యున్నతికి నిరంతరము శ్రమించిన మా తండ్రి కీ॥శే॥ శ్రీ అరికట్ల చిన్న సుంకి రెడ్డి హటత్ మరణము కుటుంబానికే కాకుండా గ్రామ ప్రజలకు ఎంతో దుఖాన్ని నింపింది. అయన ఎక్కడ ఉన్నా అయన అత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుతూ...



కీ॥శే॥శ్రీ అరికట్ల.చిన్న సుంకిరెడ్డి గారు
జననము 1-7-1955
మరణము 13-11-2025
మాజీ మార్కెట్ యాడు చైర్మన్, బీమునిపాడు (గ్రా), కోవెలకుంట్ల (మం), నంద్యాల(జిల్లా)

బార్య : అరికట్ల కృష్ణవేణమ్మ

కుమారులు :
అరికట్ల. సురేంద్రనాదరెడ్డి,
అరికట్ల. సునీల్ రెడ్డి,
అరికట్ల. రామసుంకిరెడ్డి

కోడళ్లు :
ఎ. అనంతజ్యోష్ఠిక,
ఎ. రక్షిత,
ఎ. లావన్య

కుమార్తెలు :
పి.సున్నిత
పి.సుజిత

అల్లులు :
పి. వెంకట్రామిరెడ్డి
పి. కిశోరురెడ్డి

వదినమ్మ :- అరికట్ల. రామసుబ్బమ్మ
మరదులు :- అరికట్ల. సావిత్రమ్మ

మానుమళ్లు - మనుమరాళ్లు :
అరికట్ల సుదీక్ష, అరికట్ల. సుహృత్ రెడ్డి, సుమోఘారెడ్డి, పి.కిషన్ రెడ్డి, పి.యస్వన్ రెడ్డి, పి.చేతన్ రెడ్డి, పి.పూర్విక్ రెడ్డి

పెద్దకర్మ : 27-11-2025 మా స్వగృహము భీమునిపాడు గ్రామంలో మధ్యహ్నము జరుగును.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాలు : అలింకో




**డోన్, నవంబర్ 26, ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించేందుకు బుధవారం డోన్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. సమగ్ర శిక్ష జిల్లా విద్యాశాఖ నంద్యాల వారు, అలింకో సంస్థ సంయుక్తంగా శిబిరాన్ని నిర్వహించింది. మానసిక వైకల్యం, శారీరక వైకల్యం, సెరెబ్రల్ పాలసీ, బహుళ వైకల్యం, అంధత్వం వంటి వివిధ విభాగాలకు చెందిన పిల్లలను అలింకో వైద్యులైన ప్రియా వర్మ, తివారి పర్యవేక్షణలో పరీక్షించి మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, బోధన సామగ్రి వంటి ఉపకరణాల కోసం అర్హత నిర్ధారించారు. నంద్యాల జిల్లా సమగ్ర శిక్ష విలీన విద్య జిల్లా సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ప్రభుత్వ పథకాలు, సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎండి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ బడి విద్య అందరికీ చేరాలని, వైకల్యం ఉన్నా పిల్లలు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. డోన్ మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఎక్కువగా మేనరిక వివాహాల కారణంగానే జన్మిస్తున్నారని, మేనరిక వివాహాలను ప్రజలు నివారించాలన్నారు. డోన్ మండల విద్యాశాఖ అధికారి రఘునాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదు చేసి అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. సమగ్ర శిక్ష విలీన విద్య సహాయ సమన్వయకర్త మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి మండలంలో భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి 0 నుండి 18 సంవత్సరాల పిల్లల మీద వార్షిక సర్వే చేస్తున్నామని, బడికి రాలేని పిల్లల ఇళ్లకు ప్రతి శనివారం సహిత విద్య ఉపాధ్యాయులు వెళ్లి పాఠాలు బోధిస్తున్నారని పేర్కొన్నారు. శస్త్రచికిత్సలు, అలవెన్సులు, పరీక్షలలో ప్రత్యేక రాయితీలు, విద్య మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఫిజియోథెరపిస్టులు, డాక్టర్లు, కేర్ గివింగ్ వాలంటీర్లు పాల్గొన్నారు. అన్ని గ్రామాల నుండి పిల్లలు తల్లిదండ్రులతో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాను సద్వినియోగించుకోండి..!



**ఆత్మకూరు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ సేవలను ప్రజలకు విస్తృతంగా అందించే విదంగా భీమా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆత్మకూరు ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ అప్పాజి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌బిఐ బ్రాంచ్‌లో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం క్రింద ఇన్సురేన్సు చెక్కును పంపిణి చేశారు. చీఫ్ మేనేజర్ అపా ్వజి మాట్లాడుతూ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పి.శ్రీనివాసులు అనే ఎస్‌బిఐ ఖాతాదారుడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందన్నారు. ఆ ఖాతాదారుడు పిఎం జెజెబివై ఇన్సురెన్సు రూ.436 ప్రీమీయం చెల్లించడంతో నామిని అయిన ఖాతాదారుని బార్య కి.కళ్యాణికి రూ.2లక్షల ఇన్సురేన్సు చెక్‌ను అందించడం జరిగిందన్నారు. కుటుంబానికి ఇన్సురేన్సు కట్టడం వలన ఎంతో ఆర్థిక అభివృద్దికి ఉపయోగపడుతుందని వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ శ్రీహరి మాట్లాడుతూ ప్రజలు, బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగ్గా పిఎం జెజెబివై, పిఎం ఎస్‌బిఐ వై ఇన్సురేన్సులను చేసుకోని కుటుంబాలకు భీమా భద్రత ఎంతో అండగా ఉంటుందని వివరించారు. ఖాతాదారులు తప్పనిసరిగా భీమా ఇన్సురేన్సు సద్వినియోగం చేసుకుంటే తమ పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దిన వారు అవుతారని అన్నారు. ఇన్సురేన్సు చెక్‌ను అందించిన బ్యాంకు చీఫ్ మేనేజర్ అప్పాజి, సిబ్బందికి కళ్యాణి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అక్షరాస్యత సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుంటానని తెలిపారు. ఆర్థిక సహాయం కోసం సహకరించిన ఎస్ఎస్‌టిసిఎఫ్ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు, మేనేజర్ అశోక్‌కుమార్, కౌన్సిలర్ శంకరయ్య, బి.విజయరాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం



**ఆత్మకూరు, నవంబర్ 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాహెబ్ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రిన్సిపల్ సుంకన్న, ఎపిపి బాబు రాజేంద్రప్రసాద్, శీలం శేషుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు అన్ని రకాల విధులను నిర్వహించాలని తెలియజేశారు. ఎబియాస్ కార్పస్‌లాంటి చట్టపరమైన ఆదేశాలు రాజ్యాంగంలో పొందపర్చడం ఎంతో గౌరవించదగ విషయమన్నారు. విద్యార్థులు వివిద రకాల పోటీలను నిర్వహించి భారత రాజ్యాంగ వేడుకల సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**మిడుతూరు, నవంబరు 26, ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళీలు అర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం రచించిన డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఎంపిడివో దశరథ రామయ్య, తహసిల్దార్ శ్రీనువాసులు ఏవో నాయక్, ఏపిఎం సుబ్బయ్య, ఈవోఆర్డీ సురేష్, మండల టిడిపి కన్వీనర్ కాతారమేష్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శిలు, విఆర్వోలు, పొదుపులక్ష్మి లీడర్లు, పాల్గొన్నారు

## విద్యార్థుల చేతుల్లోనే భవిష్యత్తు



**కర్నూలు విద్య, నవంబరు 26, ప్రభాతవార్తః** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో విద్యార్థులు మంచి నాయకులను ఎన్నుకొని మీ భవిష్యత్తు మీరే చక్కదిద్దుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి గుర్రాల భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం క్లస్టర యూనివర్శిటి లోరాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి హాజరయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి విద్యార్థి భారత దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి పూర్తిగా తెలుసుకున్నప్పుడే రాజ్యాంగమంటే ఏమిటో అర్థం అవుతుందన్నారు. డీన్ అక్తర్‌బాను మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి గొప్ప కానుక ఇచ్చారని అది రాజ్యాగం అన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా.విఎం రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని ఆయన రచించిన రాజ్యాంగాన్ని అందరు తెలుసుకోవాలన్నారు. డా.ఎల్లకృష్ణ, డా.రాజశేఖర్, డా.గోపాల్, డా.రవి ప్రకాష్, డా.నాగ అరుణ్, డా.ఫమిదాబేగం, డా.మల్లయ్య, డా.బంగారు బాబు, నెకంటి నాగసురేష్ పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిది



**ఆస్పరి, నవంబరు 26, ప్రభాతవార్త:** మేజర్ పంచాయితీ అభివృద్దికి సహాకరించిన ఆస్పరి గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిదని సర్పంచ్ మూలింటి రాధమ్మ, జిల్లా కెడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర అన్నారు. మండల కేంద్రమైన ఆస్పరి లో బుధవారం ముందుగా బొడ్రాయికి ఊరువాకిలికి ప్రత్యేక పూజలు చేశారు. సిఐ గంగాధర్, జడ్పిటీసి దొరబాబు, ఆలూరు బిజెపి ఇంచార్జ్ వెంకటరాముడు, ఉపసర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వార్డు మెంబరు వీరేష్, శ్రీదేవి, జ్యోతి, లక్ష్మి, రామేశ్వరమ్మ, ఆలీబాష, నరసింహురాజు, హంపయ్యలతో కలిసి ఊరు వాకిలిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతు గ్రామాన్ని అభివృద్ది చేయడమే తల లక్ష్యంగా పని చేశామన్నారు. గత కొన్ని ఏళ్లుగా గ్రామంలో లేని ఊరు వాకిలిని రాతి దూలంతో నిర్మించడంతో చాలఅందంగా వచ్చిందన్నారు. ఊరు వాకిలి నిర్మాణానికి దాదాపు రూ.40 లక్షలు పైగా ఖర్చు అయిందన్నారు. వార్డ్ మెంబర్లకు, గ్రామ పెద్దలకు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, వెంకటరాముడు, హనందమ్మ, వీరేంద్రమ్మ, టిడిపి మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, తెవుల ప్రకాష్ యాదవ్, జనసేన మండలకన్వీనర్ అరవింద్, గోపాల్‌రెడ్డి, సతీష్‌కుమార్, చంద్రశేఖర్, సోమశేఖర్, గపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



**ఆస్పరి, నవంబరు 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రపంచ దేశ్శాలకే ఆదర్శనీయమని, విద్యార్థి దశ నుంచే రాజ్యాంగంపై అవగాహన కల్పించాల్సిన భాధ్యత ఎంతైనా ఉందని ఎంపిపి సుంకర ఉమాదేవి, జడ్పీటిసి దొరబాబు అన్నారు. బుధవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో గీతావాణి ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఘనంగా నివాళీలు అర్పించారు. వారు మాట్లాడుతు డా.బి.ఆర్.అంబేద్కర్ 125 వ జయంతిని పురస్కారించుకొని 2015 సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం నవంబరు 26తేదీ రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. సర్పంచ్ మూలింటి రాధమ్మ, ఉపసర్పంచ్ వెంకటేశ్వరమ్మ, మూలింటి రాఘవేంద్ర, రామాంజనేయులు, మాజీ సొసైటి డైరెక్టర్ కృష్ణయాదవ్, దుమ్మ వెంకటరాముడు, అరవింద్, ఆలీబాష, ఏపిఎం జనార్ధన్, పంచాయితీ కార్యదర్శి విజయరాజు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాల్సి



**తుగ్గలి, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించాలని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ తెలిపారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కారించుకొని మండలంలోని రాతన సచివాలయం గిరిజన ఆశ్రమ పాఠశాల, హెల్త్ సెంటర్‌లను ఆకిస్మక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలను స్మరించుకుంటు రాజ్యాంగ విలువలు, పౌరహక్కులు, కర్తవ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ పరిరక్షణకు దేశ అభివృద్దికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గౌరవించి, ప్రజా సేవలో నిబద్దతతో ఉండాలని ఆర్డీవో సూచించారరు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి, వీఆర్వో నాగేంద్ర, పంచాయితీ సెక్రటరీ శివ, సచివాలయ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు..

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత బస్సునడపాలి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 26, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి సుండిపెంట నుండి శ్రీశైలంకు దేవస్థానం తరుపున ఉచిత బస్సునడపాలని బుదువారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావుకు టి.యు.సి.ఐ జిల్లా ఆద్యక్షులు వై.ఆశీర్వాదం వినతిపత్రంను అందజేసారు. పదా ్మవతి ఎజెన్సీసిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టంను అమలు పరచాలని తెలిపారు. జీతాలు పెంచి వారికి పని భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. ఎజెన్సీతో మాట్లాడి కార్మికుల సమస్యలు పరిస్కరించే విదంగా చేస్తానని ఈఓ తెలిపారన్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



**ఆలూరు, నవంబరు 26, ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున క్విజ్ పోటీలు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన విజేతలకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(స్వామి వివేకానంద ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్) తరపున మొదటి బహుమతిగా రూ.1000లు, రెండవ బహుమతిగా రూ.500లు, మూడవ బహుమతిగా రూ.300లు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి యూనియన్ తరుపున సర్టిఫికెట్లు అందజేశారు. అసోసియేషన్ నాయకులు ఈరన్న అధ్యక్షులుగా, తిమ్మప్ప, సెక్రటరీ రంగముని, నర్సిరెడ్డి, నాగప్ప, ఎస్బీఐ నరసింహులు, అధ్యాపకులు పాండురంగం, సంజప్ప, ఎస్టీయు నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం



**బండిఆత్మకూరు, నవంబరు 26, ప్రభాతవార్తః** రైతుల సంక్షేమమే ధ్యేయంగా అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని లాభ సాటి వ్యవసాయంలో మెలుకువలు పెంపొందించేందుకు ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టిందని బండిఆత్మకూరు మండల టీడీపీ కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి పవన్‌కుమార్‌లు అన్నారు. మండల పరిధిలోని చిన్నదేవులాపురం, నారాయణపురం, పెద్దదేవులాపురం గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి కార్యక్రమ ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతన్నల సాగు లాభసాటిగా మార్చేందుకు నవంబరు24 నుంచి రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్నదాతల చెంతకు వెళ్లి పురుగుల మందు వాడకంతో నష్టాలు, నీటి భద్రత, డిమాండ్ అధారిత పంటల సాగు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ మద్దతు ధరపై రైతులకు వివరించారు. తెలుగుగంగ ప్రాజెక్టు వైస్ చైర్మన్ కంచర్ల మనోహార్ చౌదరి, తెదేపా నాయకులు కంచర్ల సురేష్‌రెడ్డి, పెద్దదేవులాపురం కృష్ణారెడ్డి, పరమటూరు సహకార సంఘం సిబ్బంది గోపాల్, వ్యవసాయశాఖసిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి



**అవుకు రూరల్, నవంబరు 26, ప్రభాతవార్తః** బలిజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని బలిజ ఎంప్లాయిస అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ అంచ పెద స్వామి, కాపు సంక్షేమ సేనా నంద్యాల జిల్లా అధ్యక్షులు దంతెల రమణ అన్నారు. రాయల అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రోపా ఆధ్వర్యంలో అవుకు టౌన్ బలిజ మెరిట్ విద్యార్థుల స్కాలర్‌షిఫ్ పంపిణి కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ స్కాలర్‌షిఫ్ మీ ఉన్నత చదువులకు తోడ్పాటు అందిస్తుందని రోపా కార్యవర్గం భావిస్తుందని భవిష్యత్తులో మీరు ఎంచుకున్న రంగంలోఉన్నతస్థాయికి చేరుకొని, బలిజ కమ్యూనిటి అభ్యున్నతికి మీరు కూడ తోడ్పాడాలని సూచించారు. ప్రస్తుత అకాడమిక్ ఇయర్‌కు గాను 27 మంది అవుకు టౌన్ విద్యార్థులకు రూ.1.20 లక్షలు స్కాలర్‌షిప్ రూపంలో పంపిణీ చేసినట్లు రోపా సంస్థ తెలిపింది. ఈకార్యక్రమంలో బలిజ సంఘీయులు గాజుల కృష్ణకుమార్, గుడిపాటి రామకృష్ణ, కొట్టె మురళీ, యూత్ ప్రసిడెంట్ గుడిపాటి అరవింద్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు నీలి పుల్లన్న, నాయకులు కోనేటి చంద్రమోహన్, కోనేటి శ్రీనివాసులు, కలశ జయన్న, ఆవుల మద్దిలేటి, ఆవుల రాముడు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మంత్రాలయం, నవంబరు26, ప్రభాతవార్త;** మంత్రాలయం పట్టణంలో బుధవారం భారత 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్ల ప్రధాన కార్యదరి గ్గర్జి హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కంజానయ్య మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన చేతిరాతతో దేశ భవితను మార్చిన రోజుగా భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి మహానుభావులు మనదేశంలో పుట్టి ఉండక పోయి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో అర్ధం కాని పరిస్థితి అని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ, జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు సంగటి యోహాను, జైభీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షులు గాడి మోడి నరసింహులు, నాగేంద్ర, చట్నీహల్లి నరసింహులు, ప్రసాద్, పెద్ద తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం



**నందికొట్కూరు, నవంబరు 26, ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కె.రంగముని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని , రాజ్యాంగ విలువలను పెంపొందించే దిశలో ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ తమ విధులను కూడా సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. రాజ్యాంగం యొక్క ప్రవేశిక ప్రాముఖ్యతను, చారిత్రక నేపథ్యాన్ని మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ రచనకు చేసిన కృషిని కొనియాడారు. విద్యార్థుల చేత ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు డా.ఆర్.తిరుపతిరెడ్డి, డా.అన్వర్ హుస్సేన్, పి.రవి, వైస్ ప్రిన్సిపల్ డా.వి.చిట్టెమ్మ, హిందీ విభాగాధిపతి ఖాజాహుస్సేన్ పాల్గొన్నారు.

## కస్బా ప్రాధమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం



**బనగానపల్లె, నవంబరు 26, ప్రభాతవార్తః** పట్టణంలోని కస్బా ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై సుంకన్న ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వకృత్వపు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షులు డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సుంకన్న మాట్లాడుతూ భారత ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం, లౌకికవాదం, బడుగు బలహీనవర్గల వారికి రిజర్వేషన్లు కల్పించి, సమన్యాయం కల్పించింది రాజ్యాంగమని కొనియాడారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కె సత్యప్రకాష్, సయ్యద్ అబ్దుల్ కలీల్, జక్కుల విజయదుర్గా, ముంతాజ్ బేగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుడికి పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**మంత్రాలయం, నవంబరు26, ప్రభాతవార్త;** బాధితుడు పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ట్రేస్ చేసి వెతికి అందజేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ మేరకు మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన వాకిలి అశోక్ వన్ ప్లస్ మొబైల్‌ను మాలపల్లి నుంచి మాధవరంకు వస్తుండగా మార్గమధ్యలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని, సైబర్ ల్యాబ్ కర్నూలు వారి సాయంతో మొబైల్ యొక్క లొకేషన్‌ను ట్రేస్ చేశారు. సిబ్బంది పీసీలు భాస్కర్, వీరేష్‌ల సాయంతో మొబైల్ జాడను తెలుసుకుని బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పత్తికి మద్దత్తుధర రైతులకా వ్యాపారులకా..?

**(మొదటి పేజీ తరువాయి ) :** తెల్లబంగారము గా పిలువబడే పత్తి ఒక ముఖ్యమైన వాణిజ్య పంట రాష్ట్రంలో ప్రతిసాగు ప్రధానర్టిగా.. ఖరీఫ్ సీజన్లఓ సాగు చేస్తారు. ఏపిలోఓ సాగు చేసే పత్తి లాంగ్ స్టేపుల్(దూదిపింజ) కలిగి గిట్టిగా ఉండటముతో వల్ల దేశీయంగా, అంతర్జాతీయ మంచి ధర పలుకుతుంది,. దీని వల్ల పత్తి సాగుకు రైతులు మొగ్గు చూతున్నారు. దీనితో అంధ్రా లోని రాయలసీమ జిల్లాల్లో, నంద్యాల కర్నూలు మూడవస్థానములో ఉంది. ఈ ఏడాది మొత్తం రాష్ట్రంలో 42.32 శాతము సాగు చేస్తే ఒక్క నంద్యాల జిల్లాలో ఏకంగా 20 శాతంపై సాగు అయింది. ఇందులో 10.10 లక్షల టన్నుల దిగుబడి వస్తుంది పత్తిసాగుకు ఈ సంవత్సరము కేంద్రం రూ 8110 మద్దత్తు ధరగా నిర్ణియించింది. ఇదే మద్దత్తుధర గతేడాది రూ 7521 రూ 589 మద్దుతున ధర పెంచామని ప్రభుత్వం గొప్పగా చెపుకుంటున్నా పెరిగిన పత్తి విత్తనాల ధరలు ఎరువులు పురుగు మందులు కూలిరేట్లు రైతులకు అంతకన్నా బారమే ఎక్కువ స్వామినాద్‌కమీషన్ సిఫార్సు ప్రకారము కచ్చితంగా లెక్క కడితే పత్తికి మద్దత్తు ధర రూ 10075దాకా వస్తుంది. ఈ రేటు ఇస్తే గాని గిట్టుబాటు కాదు 2024సంవత్సరము బిటి పత్తిపై విత్తనానికి ఒక ప్యాకెట్ కు 864 ధర ఉండటగా ప్రస్తుతము 37పెంచి 901 రూపాయలు నిర్ణయించింది. ఇదే పత్తి ప్యాకెట్ 2018లో రూ 690 మాత్రమే. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ కమతాల్లో సుమారు 33.7 లేదా మూడింగ ఒక వంతు పత్తి సాగు క్షేత్రాలుండగాపత్తి సాగులో చిన్న సన్నకారు రైతులే అదికము రాష్ట్రంలో అక్టోబరు 23నుంచి సిసిఐ కొనుగోలు ప్రారంబించింది కాని నామమాత్రముగనే పత్తికొంటుంది,. 24 ఓల మంది రైతులంటే 10759 మంది మాత్రమే కొనుగోఉల కేంద్రలకు పత్తి ని తీసుకొచ్చారు. కొనుగోలు కేంద్రం నిర్వహకులు ఎంత వీలైతే అంతా పత్తి కొనుగోళ్లఓ కోత పెట్టెందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు అరోపిస్తున్నారు. ఎందుకంటే తేమనావిరకము రంగు మారిందని గింజ పొడవుగా లేదని ఇలాంటి పలు కారణలతో పత్తిని నిరాకరిస్తున్నారు. సిసిఐ అదికారులు ప్రవేయిటే వ్యాపారులతో కుమ్మకై కేంద్రాల్లో కొర్రిలు పెట్టి రైతులు నుంచి పత్తి కొనుగోలు చేయకుండా వారిని తిరిగి పంపిస్తున్నారనే విమర్శలున్నాయి. సిసిఐ తిరస్కరించిన పత్తిని ప్రయివేటు వ్యాపారులు రైతులునుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి అదే పత్తిని తిరిగి దొంగ ఖాతాల పేరుతో సిసిఐకి విక్రయిస్తున్నఉల తెలుస్తోంది. అమ్మకాల్లో పారదన్శకత కోసం ప్రవేషపెట్టిన కపాస్, కిపాస్ కూడా రైతులకు అనేక సమస్యలు తెచ్చిపెట్టింది. ఏ జన్నింగ్ మిల్లుకు ఏ సమయంలో తీసుకోళ్తారనే అంశాలు పొందు పరిచి స్లాబ్ బుక్ చేసుకోవాలి మూడుసార్ల కన్నా ఎక్కువ బుక్ చేస్తే వివరాలు తీసుకోవడము లేదు. రైతులకు గ్రామ మండల స్థాయిలో అవగాహన కల్పించి తర్వాత అమలు చేయాల్సిన అదికారులు ప్రభుత్వం గుడ్డిగా రైతులపై ప్రవేషపెట్టింతో అది సమస్యగా మారింది. స్లాబ్‌బుకింగ్ చేసుకున్న రైతులు తేచ్చే పత్తి మాత్రమే కొనుగోలు చేయటము జరుగుతుందన్న రీతిలో సిసిఐ చెబుతుంది. దీనితో రైతులు ఇవన్నీ భరించలేక ప్రయివేటు వ్యాపారులు వద్ద మార్కెట్ కమిటిల్లో పత్తిని విక్రయించేందుకు అశ్రయిస్తున్నారు. పత్తి కొనుగోలును ఎకరాకు ఏడు క్వింటాలకు పరిమితి చేయడము మరొ సమస్య రాష్ట్రంలో 45.32 లక్షల ఎకరాల్లోపత్తి సాగు కాగా ఎకరానికి సగటున 11.74 క్వింటాల్లు చోప్పున పత్తి దిగుబడి వస్తుందిన వ్యవసాయ శాక ఇచ్చన నివేదికకు అనుగుణంగా పన్నెండు క్వింటాలు చోప్పున సిసిఐ కొనుగోలు ప్రారబించింది. రెండోతారీకున హఠత్తుగా కొనుగోలును పరిమితం చేస్తు ఏడు క్వింటాల్లకు తగ్గిస్తున్నట్లు రాష్ట్ర అదికారులకు సమాచారమిచ్చింది. దీనికి కారణం దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల్లో పత్తి సాగు సగటు దిగుబడి పై కేంకరద గణాంఖా డైరెక్టరు నివేదిక ప్రకారము ఏపిలో ఈ సీజన్‌లో ఎకరానికి ఏడు క్వింటాల్లు దిగుబడి వస్తుందిన తెలిపింది. అందుకే అమేరకు కొనుగోలు కు అనుమతించామని సిసిఐ చెబుతుంది. కాని సిసిఐ మద్దత్తు ధరకు కొనుగోలు చేసిన పత్తి 21లక్షల మెట్రిక్‌టన్నులు కాగా దాన్ని విక్రయించిన రైతులుమాత్రమే పత్తి సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా దక్కక తీవ్రంగా నష్టపోయినరైతున్నకు పత్తి మిల్లర్లు దళాలరులు మోసం చేస్తూ దోచుకుతింటున్నారు. తరుగు పేరుతో రూ 200నుండి రూ 500 వరకు అడ్డగోలుగా తగ్గిస్తున్నారు. ఈ దోపిడిలో మిల్లుయజమానులతో పాటు దళారులుట్రాన్సుపోర్టు డ్రైవర్లు కూడా బాగాస్వాములవ్వడము బాదాకరము ఈ త్రిముఖ దాడి కారణంగా చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయం అదికారులకు పాలకలకు తెలిసినా పట్టించుకోవడము లేదు. క్షేత్ర స్థాయిలో మాత్రం కఠిన నిబందనలు అమలు చేస్తూ రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుంది. అదిక వర్షాలతో పత్తిలే తేమ శాతము పెరిగింది క్షేత్ర స్థాయిలో పరిస్థితిని గుర్తించకుండా ఏనిమిది శాతము లోపుఏ ఉంటేనే మద్దత్తు ధర అని అ తర్వాత ప్రతి పాయంట్‌కు 81శాతముమంచి ఉంటే కొనకపోవడము ప్రయివేటు వ్యాపారుల ప్రయోజనానికే నంద్యాలలో మేలు చేస్తున్నారు. తేమశాతము 15నుంచి 20 దాకా ఉంటుందని ఈపత్తిని కొనకపోతేవారే ఏమి చేస్తారు. తక్కువ ధరకు దళారులే కొనుగోలు చేస్తున్నారు అది కూడా నంద్యాలో చాలా విచ్చల విడిగా సాగుతోంది. ఇదంతా ఓ మోసం అని రైతులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశాలనుండి పత్తి దిగుమతిలపై ఉన్న సుంకాన్ని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది అగస్టు 19నుండి సెప్టెంబరు 30వరకుమాత్రమే అమల్లోఉంటుంది తొలిత కేంద్రం ప్రకటించింది. తర్వాత దీన్ని ఈ ఏడాది డిశంబరు3వరకు పోడిగించింది. మన దేశం ప్రపంచములో అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారులో ఒకటి అయినప్పటికి విదవేశాల నుంచి పత్తి దిగుమతి చేయటము రైతులకు అన్యాయం చేయడమే అమెరికా ఒత్తిడితోనే కేంద్రము ఈ నిర్ణయం తీసుకుందిన రైతులు అరోపిస్తున్నారు. ఇది దేశీయ పత్తిసాగురంగంపై తీవ్ర ప్రమావము చూపుతుంది. దిగుమతి సుంకం ఎత్తిలవేయడము తో టెక్కుటైల్స్ పరిశ్రమకు దేశీయ పత్తితోపోలిస్తే విదేశీ పత్తితక్కువ ధరకు లబిస్తుంది. ఈదెబ్బ దేశీ పత్తి డిమాండుపై పడిపోయింది. మదన దేశంలొఓ అక్ట్బోటర్ నుంచి డిశంబరు వరకే పత్తి పంట సాగుస్తుంది ఇదిచేతికొచ్చే సమయంలోనే సుంకము ఎత్తివేయడముతో రైతులపరిస్తితి అగమ్యగోచరముగా మారింది. ఇంతా చూస్తుంటే పాలకులు వ్యవసాయ రంగాన్ని బలపేతము చేస్తున్నారా?లేందటే నిర్లక్ష్యం చేస్తున్నారా? వారు ప్రకటించే మద్దత్తు ధరలు కపట ప్రేమలు ఎవరిక ప్రయోజనాలు నేరవేరుస్తున్నాయి. అందుకే మద్దత్తుదర రైతులకా లేక వ్యాపారులకా అని చెప్పక తప్పడం లేదు.

## ప్రకృతి వ్యవసాయంతో..అధిక లాభాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** 90 శాతం సబ్సిడీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నీటి సౌకర్యం ఉన్న భూముల్లో తప్పనిసరిగా డ్రిప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైక్లోన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం చేసిన పంటలకు పెద్దగా నష్టం కలగలేదని పేర్కొంటూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించే ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు ప్రోత్సహించాలని సూచించారు. రెండు ఎకరాల భూమి ఉన్న రైతు కూడా రెండు మూడు రకాల పంటలను సాగు చేయాలని, పాడి పరిశ్రమను అనుసంధానం చేసుకోవడం ద్వారా కుటుంబ ఆదాయం పెరగడంతో పాటు ప్రకృతి వ్యవసాయానికి కూడా మద్దతు లభిస్తుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతు రాజకుమారి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు జిల్లాలో కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు జరుగుతున్నాయని, సంబంధిత నివేదికలు ప్రభుత్వానికి పంపించామని కలెక్టర్ తెలిపారు. ప్రతి రైతు సాయిల్ టెస్టింగ్ చేయించుకుని అనుకూలమైన పంటను ఎంచుకోవాలని సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో రైతులు చెప్పిన సమస్యలను అగ్రికల్చర్ అసిస్టెంట్లు నమోదు చేస్తారని, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి రైతులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్ పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు సంపద పంచుతూ కార్మికులను..

**(మొదటి పేజీ తరువాయి ) :** రైతులను నడ్డి వీరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా కార్యదర్శి ఎం నాగన్న ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ కే రామకృష్ణ ఏకే ఐఎంఎస్ జిల్లా నాయకులు వెంకటస్వామి హరీష్ కాంగ్రెస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై ప్రసంగిస్తూ భారతదేశ కార్మిక వర్గం త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలని దేశ సంపదను కొల్లగొడుతున్నటువంటి కార్పొరేట్లకు పెట్టుబడిదారులకి సంపదను పంచడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ల కోడలు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విడిచిందని వారు విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడలు వలన దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం యూనియన్ల ద్వారా యజమానులతో జీతాల పెంపు, పని భద్రత, హక్కుల కొరకు బేరసారాలు నిరసనలు ఆందోళనలు సమ్మెలు చేసేటువంటి హక్కులను కోల్పోయి యజమాని దయాదక్షిణలపై ఆధారపడేటువంటి బానిస వ్యవస్థను తీసుకొస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 135 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికుల చిందించినటువంటి రక్తం ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూర్పు పొడుస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోచుకునేందుకు పాలక ప్రభుత్వాలు పెట్టుబడుదారులు కుట్రలు పండుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అందుకే నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేసేందుకు కార్మికులు ఉద్యోగులు పోరాటాలకు, త్యాగాలకు, సిద్ధం కావాలని బలిదానాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగ ఉద్యమ సందర్భంగా దేశ ప్రధాని రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేస్తానని, ఉద్యమ సందర్భంగా చనిపోయినటువంటి రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తానని, అకారంగా రైతులను చంపినటువంటి బిజెపి మంత్రి కుమారునికి చట్టపరం శిక్షిస్తామని ఇచ్చిన హామీ లు ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ అమలకు నోసుకోలేదని తక్షణమే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ట్రంప్ విధించినటువంటి టారిఫ్ల వలన ఈ దేశంలో ఉన్నటువంటి టెక్స్టైల్ రైతాంగానికి ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని అదేవిధంగా అమెరికా దేశం నుండి పాల ఉత్పత్తులను పత్తి ఉత్పత్తులను అనుమతించరాదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ లెనిన్ బాబు, నగర నాయకులు బి.వెంకటేష్ , టి. రామాంజనేయులు ఈశ్వర్ ఆర్ కృష్ణారెడ్డి, నల్లన్న పురుషోత్తం రేణుక, రైతు సంఘం నాయకులు డి శ్రీనివాసరావు రాముడు ఆటో యూనియన్ నాయకులు రాము నాగరాజు గణేష్ ఖాదర్, సిఐటియు నగర్ నాయకులు గోపాల్ సాయిబాబా యేసు సవరప్ప బిఎస్ఎన్ఎల్ నాయకులు మహేశ్వర్ రెడ్డి ఏఐబిఏ నాయకులు నాగరాజు శివకృష్ణ గారు ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు రఘు మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు శర్మ తదితరులు నాయకత్వం వహించారు.

## కొలిమిగుండ్లలో చెత్త ట్రాక్టర్ ప్రారంభం

**కొలిమిగుండ్ల, నవంబరు 26, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం కొలిమిగుండ్ల గ్రామ పంచాయితీకి గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ వారు ట్రాక్టర్‌ను మంజూరు చేశారు. ఈట్రాక్టర్‌ను కొలిమిగుండ్ల టీడీపీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి లాంఛనంగా పారిశుద్ధ్యపనులను నిర్వహించడానికి ప్రారంభించారు. ఎంపీడీవో దస్తగిరి బాబు, డిప్యూటి ఎంపీడీవో, సర్పంచ్ శివరాముడు, పంచాయితీ కార్యదర్శి, మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, టీడీపీ నాయకులు న్యాయవాది విజయ్, తదితర టీడీపీ నాయకులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి స్ఫూర్తి.. బాల భాస్కర్ శర్మ

**: ప్రభుత్వ ప్రోత్సాహంతో ముందడుగుతక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధన**

**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయం వైపు దూసుకెళ్తూ స్ఫూర్తిదాయక రైతుగా నిలుస్తున్నారు అంబా ఫార్మ్స్‌కు చెందిన యు. బాల భాస్కర్ శర్మ. వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ ఇంజినీర్ అయిన ఆయన, వ్యవసాయంపై ఆసక్తితో తన భూమిలో సంపూర్ణ ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం నాయకల్లు గ్రామానికి చెందిన శర్మ తన 8.5 ఎకరాల పొలంలో ఎలాంటి రసాయనాలు, పురుగుమందులు ఉపయోగించకుండా మామిడి, జామ, సీతాఫలం, బొప్పాయి, అరటి, కొబ్బరి, సపోటా పండ్లతో పాటు పలు రకాల కూరగాయలు, ఆకుకూరలను పండిస్తున్నారు. శర్మ 75 సెంట్లలో పాలీ హౌస్ నిర్మాణం చేసి అందులో ఆకుకూరలు, కూరగాయలను పండిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుండి రెండు నెలల క్రితం రూ. 8.5 లక్షల సబ్సిడీ అందుకున్నారు. ప్రకృతి ప్రేమికుడు, వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించిన ఆయన, ప్రభుత్వ మద్దతుతో విజయవంతంగా పద్ధతులను అమలు చేస్తున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సందర్భంగా అధిక సంఖ్యలో అధికారులు, ప్రజలు సందర్శిస్తారన్న దృష్ట్యా, అక్కడ శర్మ పండించిన కూరగాయలు, పండ్లతో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. శర్మ పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వైజాగ్,





విజయవాడ, హైదరాబాద్ నగరాలకు కూడా పంపిణీ అవుతున్నాయి. కర్నూలు నగరంలో అంబా ఫార్మ్స్ పేరుతో ఆర్గానిక్ స్టోర్‌ను నిర్వహిస్తూ గ్రాసరీస్, పండ్లు తదితర ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. దాదాపు రూ. 45 లక్షల వార్షిక టర్నోవర్‌తో ప్రకృతి వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. శర్మ మాట్లాడుతూ, తాను వృత్తిరీత్యా ఐటీ కన్సల్టెంట్ అయినప్పటికీ ప్రకృతి వ్యవసాయంపై అపారమైన ఆసక్తితో 8.5 ఎకరాల్లో జీవామృతం, పంచగవ్య, వేపనూనె, దశపర్ణి కషాయం వంటి పదార్థాలతో పూర్తిగా రసాయన రహిత వ్యవసాయం అమలు చేస్తున్నానని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేలా ప్రకృతి వ్యవసాయం మార్గం చూపుతోందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి చర్యలు వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. జిల్లాలో మొత్తం 132514 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు లక్ష్యంగా పెట్టుకోగా, ప్రస్తుతం 59546 ఎకరాల్లో 42675 మంది రైతులు ప్రకృతి పద్ధతులను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.



# రీ సర్వే పనులను.. అర్‌డిఓ తహసిల్దారులు పర్యవేక్షించాలి



**నంద్యాల, నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి :**
రీ సర్వే సమస్యలు పెండింగు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జేసి కార్తిక్ సంబందిత అదికారులకు సూచించారు.బుధ వారం గోస్పాడు మండల పరిదిలోని జిల్లెల గ్రామంలో రీ సర్వే సమస్యలపై జేసి కార్తిక్ గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్బముగా జేసి మాట్లాడుతూ 2023,2024 సంవత్సరములో జరిగిన రీ సర్వే కార్యక్రమంలో జిల్లెల గ్రామం నందు కొంత మంది రైతుకలు జాయింటన ఎల్పుఇయంలు పడ్డాయని మరియు భూమి కొలతల్లో తేడా లు ఒకరి భూమి మరొకరికి కేటియించడము వంటి సమస్యలు వచ్చాయన్నారు.ఈ సమస్యలన్నింటికి అర్డిఓలు తహశీలుదారులు సర్వేయర్లు సమన్వయముతో పరిస్కరించాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీ సర్వే పక్కాగా పకడ్మందీ చేపట్టాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమదృష్టికి తెచ్చి పరిష్కిరించుకోవాలన్నారు. భూవివాదాలను పరిస్కరించడ మయు అన్నది సమగ్ర సర్వే ప్రదాన లక్ష్యాల్లో ఒకటని అదివగాసమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా తక్కువ లేకుండా పూర్తి చేయడానికి అదికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులు పక్కాగా చేయక పోతే రెండవ సారి చేయాల్సి వస్తుందని రీ సర్వేకు సంబందించిన ప్రతి పిన జాగ్రతంగా పరిశీలించి చేయాల న్నారు. అ నంతరము జేసి గ్రామంలో ఒక్కొక్క రైతుతో విడి విడిగా మాట్లాడారు.అందరి సమస్యలు పరిస్కరిస్తామని చెప్పారు. ఇక్కడున్న రైతుల రీ సర్వే సమస్యలన్నింటిని ఒక నివేదిక తయారు చేసి పంపాలని సూచించారు.

## భారత రాజ్యాంగం దేశానికి.. దిక్సూచి

**: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్**



**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నింటి ముందు సుప్రీం గా నిలవడానికి కారణం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కొత్తపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా ఆయన అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని స్వీకరించడం జరిగిందన్నారు. వెంటనే రెండు నెలలకే అమలులోకి తీసుకువచ్చారన్నారు. అంబేద్కర్ నేతృతంలో రాజ్యాంగం తయారు చేయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందన్నారు. కేవలం రెండు నెలలకే అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం, సమానత్వం, మరియు స్వేచ్ఛ ప్రతి ప్రతి భారతీయునికి అందాలన్నదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచిగా ఆయన పేర్కొన్నారు. ఇంతటి గొప్ప రాజ్యాంగాన్ని ఇచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్గంలో జన్మించడం సంతోషమన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశంకు ప్రత్యేక గుర్తింపు రావడానికి భారత రాజ్యాంగం ఒక ప్రధాన కారణమని ఆయన అన్నారు. అంతటి అమోఘమైన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న భారతం రావాలన్నదే నేటి నేతల ఆశయమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నేటి యువత కూడా అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం పాటుపడాలని, దేశాభివృద్ధికి కృషి చేయాలని కొత్తపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

**– ట్రైనీ ఐఏఎస్ అధికారులు**



**ఆదోనిలీగల్, నవంబరు26, ప్రభాతవార్త;**
విద్యార్థులు చదువులో రాణించాలని ట్రైనీ ఐఏఎస్ అధికారులు సూచించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌ను ట్రైనీ అధికారుల బృందం సందర్శించింది. పాఠశాలలో 10వ తరగతి విద్యార్ధిని గౌతమి మాక్ అసెబ్లీలో పాల్గొన్న దృశ్యాలను లైవ్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందిని వారు అభినందించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు ట్రైనీ ఐఏఎస్ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లికార్జున, ఉపాధ్యాయులు డా.సుధాకర్, ప్రహ్లాద, లోక్యానాయక్, కళ్యాణి, సువేద తదితరులు పాల్గొన్నారు

## వలస కూలీ మృతి

**కోసిగి, నవంబరు 26, ప్రభాతవార్త**



పొట్ట చేత పట్టుకుని వేరే ఊర్లకు వలస వెళ్లితే అక్కడ పనులు చేసుకుంటు మృతి చెందితే ఆ కుటుంబం పరిస్థితి ఏమిట నేదిప్రశ్నగా మిగులుతోంది. .ఇందులో భాగంగానే పల్లెపాడు గ్రామానికి చెందిన లక్ష్మన్న(42) రాయచూరు జిల్లాలో పనులు చేసుకుంటూ గుండెపోటుతో మృతి చెందాడు.. పల్లెపాడు గ్రామానికి చెందిన లక్ష్మన్న తన భార్య భీమక్కతో కలసి కుటుంబం అంతా రాయచూరు జిల్లాకు ఉపాధి నిమిత్తం వలస వెళ్లారు.. ఉన్న ఊరిలో పనులు దొరక్క పూట గడవక అతి కష్టంగా ఉన్న ఆ కుటుంబం వలస వెళ్లింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పనుల నిమిత్తం పత్తి చేనులో పత్తి ఏరుతుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చింది.. అక్కడేకుప్పకూలిపోయిన తన భర్త లక్ష్మన్నను చూసి భార్య వెంటనే పరిస్థితిని గమనించి అక్కడనే ఉన్న ఆసుపత్రికి తరలించారు.. అయితేమార్గమధ్యమంలోనే మృతి చెందాడని డాక్టర్లు చెప్పడంతో ఆ కుటుంబం బోరున విలపించింది.. చేసేది లేక ఆ వెంటనే తమ స్వ గ్రామమైన పల్లెపాడుకు లక్ష్మన్న మృతి దేహాన్ని తీసుకొచ్చి బందువులు, స్నేహితుల మద్య ఖననం చేసారు.. మృతుడికి ఒక కొడుకు,ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు..

# విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు ,ప్రజాస్వామ్యంపై అవగాహణ పెంపొందించండి

**నంద్యాల,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి :**
విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యంపై అవగాహణ పెంపొందించాలని జిల్లా కలెక్టరు రాపకుమారి సూచించారు. బుదవారము రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి నియోజక వర్గంలోని పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన మరియు, వక్తృత్వ పోటీల్లో విజేతలను ఎంపిక చేసి వారికి పురస్కారాలు అందించినట్లు కలెక్టరు చెప్పారు.తనచాంబరులోవిద్యార్తులతో కలెక్టరు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పిల్లలో రాజ్యాంగ పరరక్షణ ప్రజాస్వామ్య విలువలు పౌరహక్కులు కర్తవ్యాల పట్ట అవగాహన పెంపొందించడము లక్ష్యమన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గం నుంచి మొత్తం ముగ్గురు విద్యార్థులను



ఉత్తమ ప్రతిభ అదారముగా ఎంపిక చేసినట్లు వివరించారు.విజేతల వివరాలుఇలా ఉన్నాయి ప్రతినియోజక వర్గంలో నుంచి ఎంపికైన ఒక ఉత్తమ విద్యార్థిరాష్ట్ర స్థాయిలోనిర్వహించే కార్యక్రమంలో అవార్డు మిరయు ప్రశంసాపత్రము పొందాన్నారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులకు జిల్లా స్థాయిలోనేజిల్లా కలెక్టరు చేతులగా మీదుగా అవార్డులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయడము జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బాగంగా విద్యార్తులు శాసన సభ కార్యకలాపాలు ఎలా సాగుతాయోనమూనా సేకరించి మాక్ అసెంబ్లీలో పాల్గొన్నారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని సెసియల్ వెల్ఫేరు రెసిడెన్సీస్కూల్లో అర్.నాగమోక్షిత, ఏపి మోడల్ స్కూలు కోటకుం దూకూరు విద్యార్థిని కె. వెంకటహన్సిక నందికోట్కూరు జెడ్ పిహెచ్ పాఠశాల్లో కొణిదేల.విద్యార్థినీ ఎ.చరిత నంద్యాలలోని టెక్కె లోని మున్సిపల్ పాఠశాల్లోని విద్యార్థిని యం.శివసాయి, ఏపి మాడల్‌స్కూలు గోస్పాడు విద్యార్థి యన్. అవని తదితరులు ఎంపికయ్యారని చెప్పారు

# ఘనంగా.. రాజ్యాంగ దినోత్సవం



**: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు**

**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగం ఆమోదించబడిన 76వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం.మహేష్ కుమార్, కర్నూలు అడిషనల్ ఎస్పీ జి.హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పూలమాలలు అర్పించి స్మరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, దేశానికి ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని అందించేందుకు అంబేద్కర్ వంటి మహానుభావులు చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఆమోదించి 76 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఈ సందర్భం గర్వించదగినదని తెలిపారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, హాజరైన ప్రతి ఒక్కరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐలు నారాయణ, జావేద్, పోతల రాజు తదితరులు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలిక హైదరాబాదులో ప్రత్యక్షం

**నంద్యాల, నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలో గత వారం రోజులక్రితము అదృశ్యమైన బాలిక హైదరాబాదులో ప్రత్యక్షమైంది బాలిక అదృశ్యమైన విషయాన్ని వార్త బుదవారము ప్రదానముగా ప్రచురించింది. దీనితో వారము రోజుల కథ దేవుడు ఎరుగా కాని వార్త ప్రచురించిన కేవలము 12గంటలకే పోలీసు బాలికల అదృశ్మాన్ని కనుగొన్నారు. అందుకు ఒకట సిఐకి తల్లిదండ్రులు దన్యవాదాలు కూడా చెప్పారు. వివరాలోకి వెళ్లితే బండిఅత్మకూరుమండలం సింగవరము గ్రామానికి చెందిన మైనరు బాలిక అదృశ్యమై వారం రోజులు గడిచింది. ఈ విషయాన్ని పోలీసులు పట్టించుకోలేదని బాలిక తల్లిదండ్రు మీడియా ముందు వాపోయారు. అయితే బాలిక మిస్సింగ్‌ను త్వరలో చేదిస్తామని సిఐ కరాకండిగా చెప్పారు. అయిన చెప్పిన విదముగనే సిసిపుటేజ్ ప్రయాన వివరాలు కాల్‌డేటా, అదారముగా బాలిక హైదరాబాదుకు వెళ్లినట్లు నిర్దారించారు. అయితే బాలిక అక్కడున్న చైల్డుకేర్ సెంటరులో క్షేమంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ పోలీసు అదికారులతో చర్చించి త్వరలోనే నంద్యాలకు తెచ్చి తల్లిదండ్రులకు అప్పగించనున్నట్లు సిఐ సుదాకరరెడ్డి అంటున్నారు. దీనితో సిఐకి తల్లిదండ్రులతో పాటు నంద్యాల పట్టణ ప్రజలు దాన్యవాదాలు చెప్పారు.



## ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాట

**– ఏఈఎస్ రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహణ**



**ఆదోనిటౌన్, నవంబరు26, ప్రభాతవార్త;**
ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బుధవారం స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయ ఆవరణలో ఏఈఎస్ రామక్రిష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐ సైదుల్ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. మొత్తం అక్రమ మద్యం కేసుల్లో 12 ద్విచక్ర వాహనాలు పట్టుపడగా, ఇందులో 9 వాహనాలు ఆర్టీఓ నిర్ణయించిన ధరకు పాటదారులు దక్కించుకున్నారన్నారు. ఆర్టీఓ ధర రూ.24 వేలు నిర్ణయించగా, పోటీదారులు పాట పాడి రూ.40 వేలు వాహనాలు అమ్ముడు పోయాయన్నారు. వాటికి జీఎస్టీ రూ.7200 కలిపి మొత్తం రూ.47,200 ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సైదుల్ తెలిపారు.

## స్వయం ఉపాధితోనే మనిషి మనుగడ సాధ్యమవుతుంది

**– మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, నవంబరు26, ప్రభాతవార్త;**
ప్రస్తుత పరిస్థితుల్లో మానవ జీవనం మనుగడ సాగాలంటే స్వయం ఉపాధి పనులు కూడా చాలా అవసరమని ఆదోని మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆదోని పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలో నూతనంగా నిర్మించిన కాఫీ హౌస్‌లు ఆయన ప్రారంభించారు. కాఫీ హౌస్ ఓనర్లు ఎల్లమ్మ, ఈశ్వర్‌లు మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మానవ జీవన మనుగడ ముందుకు సాగడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో స్వయం ఉపాధి చాలా వరకు ఉపయోగ పడుతుందన్నారు. స్వశక్తిని నమ్ముకుని ఏదో ఒక వ్యాపారం ప్రారంభించినప్పుడే మనిషి జీవనం సులభతరమవుతుందన్నారు. చదువుకున్న ప్రతిఒక్కరికీ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు రావడం చాలా కష్టంగా మారిందన్నారు. స్వశక్తితో ధైర్యంగా ముందుకు సాగాలని, ప్రతిఒక్కరూ వారివారి వృత్తులను నమ్మకంతో చేసుకున్నప్పుడే సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ నాయకులు రామలింగేశ్వరయాదవ్, కౌన్సిలర్ చలపతి, మధుబాబు, విశ్వనాథ్, మహేంద్ర, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం వరకట్న నిర్మూలనకు కృషి చేద్దాం




**కర్నూలు, నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :**
బుధవారం ప్రసూన లా కాలేజీ నందు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి రాజ్యాంగ దినోత్సవం మరియు వరకట్న వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి న్యాయ విద్యార్థి యొక్క విధి అని రాజ్యాంగ హక్కులే గాక భాధ్యతలు కూడ విధ్యార్థులు గుర్తించుకోవాలని, ఉచిత న్యాయాన్ని ప్రతి పేదవాడికి అందజేయడంలో విధ్యార్థులు భాగస్వాములు కావాలని, ప్రతి విద్యార్థి వరకట్ననికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ తీసుకొని వరకట్న నిర్మూలనకు కృషి చేయాలని తెలియజేశారు. భారత రాజ్యాంగ పీఠికని స్మరించారు. ఈ వరకట్న నిషేధ చట్టం 1961 ప్రకారం వరకట్నం ఇవ్వటం లేదా తీసుకోవటం నేరమని, శిక్షలు కూడా కలవని తెలిపారు. అనంతరం రాజ్యాంగం పై పెట్టిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫేన్స్ కౌన్సెల్ శివరాం, శ్రీ ప్రసూన లా కాలేజీ ప్రిన్సిపల్ శివాజీ రావు, లా కాలేజీ ప్రొఫెసర్స్ మహఫుజ్ పాషా,రావుఫ్, సునీత, మహబూబ్, న్యాయవాదులు రంగా రవి కుమార్, పాపారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లెలో రైతన్న మీకోసం



**బనగానపల్లె, నవంబరు 26,ప్రభాతవార్త:**
మిట్టపల్లెలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏఈవో షర్మిల, విఏఏ సౌందర్య నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను గ్రామ ప్రజలకు పంపిణి చేశారు. ఏఈవో సౌందర్య, షర్మిల మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వ్యవసాయశాఖ మంత్రి అచ్చం నాయుడు, మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి రైతులకు లబ్దిచేకూరుస్తున్న పథకాల గురించి పి ఎం కిసాన్, అన్నదాత సుఖీభవ గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో కాటసాని మహేశ్వర్‌రెడ్డి, ఎన్ శివనాగిరెడ్డి, ఎన్ నాగిరెడ్డి, ఎన్ రామసుబ్బారెడ్డి, గుండం వెంకటసుబ్బారెడ్డి,హరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్

**ఆదోని, నవంబర్ 26 ప్రభాతవార్త :**



ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, రాజ్యాంగ ప్రధాన శిల్పి భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ గౌరవప్రదంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యత, రాజ్యాంగం అందించే ప్రజాస్వామ్య హక్కులు, బాధ్యతలు వివరించారు. అనంతరం అందరితో కలిసి భారత రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను అందించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఉప తహశీల్దారు పాల్గొన్నారు.

## బోల్తాపడిన వరిధాన్యం లారీ

**రుద్రవరం, నవంబరు 26, ప్రభాతవార్త:**



మండల కేంద్రం నల్లమల అటవీతీర ప్రాంతంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహాస్వామి ఆలయ సమీపంలో వరిధాన్యం తరలిస్తున్న డిసిఎం లారీ అదుపు తప్పి కాల్వలో బోల్తాపడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గుట్టకొండ ప్రాంతం నుండి బుధవారం సుమారు 150 వరిధాన్యం బస్తాల లోడ్‌తో డీసీఎం వాహనం నంద్యాలకు బయలుదేరిందన్నారు. మార్గమధ్యలో లక్ష్మీనరసింహా స్వామి ఆలయం దాటిన తరువాత లారీ అదుపుతప్పి పక్కనే ఉన్న కాల్వలోకి దూసుకెళ్లి బోల్తాపడిందన్నారు. ఈప్రమాదంలో వాహన డ్రైవర్‌కు గాయాలు అయ్యాయన్నారు. గమనించిన వారు వెంటనే స్పందించి గాయాలపాలయిన క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

## తండ్రి మందలించాడని ఇంటినుంచి పారిపోయిన విద్యార్థి

**గోనెగండ్ల ,నవంబరు,26,ప్రభాతవార్త**
తండ్రి రాజు తన కుమారుడు అయిన ఏబేలు స్కూల్‌కు సరిగా వెళ్లాడం లేదని మందలించడంతో ఏబేలు ఇళ్లు వదలి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు అందించిన సమాచారం మేరకు కులుమాల గ్రామంలో ఆరెకంటి రాజు కుమారుడు ఆరెకంటి ఏబేలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు.గత నాలుగైదు రోజులుగా ఏబేలు పాఠశాలకు సక్రమంగా వెళ్లక పోవడంతో తండ్రి రాజు



ఏబేలును మందలించాడు.దీంతో అలిగిన ఏబేలు పాఠశాలకు వెలుతున్నానని చెప్పి గ్రామం వదిలి వెళ్లిపోయాడు. సాయంత్రం అయినప్పటికి కుమారుడు ఇంటికి రాకపోవడంతో రాజు గ్రామంలోని స్నేహితుల దగ్గర విచారించగ పాఠశాలకు రాలేదని తెలిసింది.అలాగే తన బంధువులు గ్రామాలల్లో కూడా విచారించాడు.అయినప్పటికి ఆచూకి తెలియక పోవడంతో రాజు తన కుమారుడు ఏబేలు కనిపించలేదని బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.